క్లుప్తంగా

ఎమ్మెల్యే పరామర్శ..

తల్లాడ: ఇటీవల నారాయణపురం, నూతనకల్ గ్రామాల్లో జరిగిన ప్రమాదాల్లో గాయపడిన పలువురిని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పరామర్శించారు. నారాయణపురంలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన సంగసాని విజయ్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దుగ్గిదేవర వెంకట్‌లాల్, దూపాటి భద్రరాజు, తూము శ్రీనివాసరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, చల్లా నాగులు, కాంపల్లి రాము, శెట్టిపల్లి లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్ పర్యటన

ఎర్రుపాలెం: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో జెడ్పీ చైర్మన్, బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ దంపతులు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. తెలంగాణ ప్రభుత్వ పథకాలను వివరించాలని, బీఆర్‌ఎస్ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కోసం మరింతగా కృషి చేయాలని సూచనలు చేశారు. అనంతరం గ్రామంలోని యరమల సీతారామిరెడ్డి కుమార్తె ఓణీల ఫంక్షన్‌కు హాజరై ఆశీర్వదించారు. రాజులదేవరపాడులో ఇటీవల అస్వస్థతకు గురైన పాదిల శివరాజును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు రాధమ్మ, శ్రీనివాసరావు, మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ రామకృష్ణ, ఎంపీపీ బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, సాంబశివరావు, పురుషోత్తంరాజు, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విప్పలమడకలో వరి క్షేత్ర ప్రదర్శన



విక్టరీ సంకేతం చూపుతున్న కంపెనీ ప్రతినిధులు, రైతులు

వైరా: మండలంలోని విప్పలమడక గ్రామంలో కోరమండల్ కంపెనీ వారు వరి వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుచుట్టు పురుగు, కాండం తొలుచు పురుగు నియంత్రణకు క్రిమిసింహారక మందు వాడిన పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటను పరిశీలించిన పలువురు రైతులు, డీలర్లు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ ఏపీపీ బీవీఎస్ సతీష్, జీవీ సూర్యనారాయణ, నరసింహారావు, మిథున్, విశ్వనాద్, లక్ష్మణ్, దినేష్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రోశయ్య, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు

చీరలు పంపిణీ

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి గ్రామంలో శనివారం సొసైటీ అధ్యక్షులు అయిలూరి ప్రదీప్‌రెడ్డి, చలపతిరెడ్డి చీరలను పంపిణీ చేశారు. మర్రి చెట్టు సెంటర్‌లోని సీతారామాంజనేయ కోలాట బృందం సభ్యులు 50 మందికి.. రూ.30 వేల విలువైన చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, వరలక్ష్మి, జానకి పాల్గొన్నారు.

బీజేపీని గెలిపించాలి



మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ సంఘటన్ మంత్రి మధుకర్

ఏన్కూరు: వైరా నియోజకవర్గంలో బీజేపీని గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ సంఘటన్ మంత్రి మధుకర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో ఇన్‌చార్జ్‌లు బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ నాయక్, ఖమ్మం పార్లమెంట్ సంఘటన మంత్రి విష్ణుకాంత్, రాష్ట్ర నాయకులు బీపీనాయక్, వైరా నియోజకవర్గ కన్వీనర్ కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పలు ఇళ్లలో చోరీ..

మధిర: మధిర పట్టణంలోని సుందరయ్య నగర్ 6వ లైన్‌లో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పలు ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు. రంగిశెట్టి శ్రీనివాసరావు నివాసంలో అద్దెకు ఉంటున్న రెండు ఫ్లాట్లలో తలుపులు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. అదే విధంగా సమీపంలోని శ్రీనిధి కళాశాల డైరెక్టర్ తుళ్లూరి రమేష్ ఇంటి కిటికీ అద్దాలు పగలగొట్టి చోరీకి యత్నించారు. దీనిని గమనించిన పక్కింటి వారు పెద్దగా కేకలు వేయడంతో నిందితులు పరారయ్యారు. ఈ మూడు ఇళ్లవారు సెలవులకు బంధువుల ఇళ్లకు వెళ్లినట్లు సమాచారం. దీనికి సంబంధించి పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు.

జాతరకు వేళాయె..

- కొనసాగుతున్న నవరాత్రోత్సవాలు
- నేడు మహా అన్నదానం
- దశమ వార్షికోత్సవానికి ముస్తాబైన ఆలయం
- దాతల సహకారంతో అభివృద్ధి చెందుతున్న ఆలయం
- భక్తుల కోర్కెలు తీర్చే తల్లిగా కోట మైసమ్మ



తల్లాడలోని కోటమైసమ్మ ఆలయం



ఆలయంలో కొలువు దీరిన కోట మైసమ్మ అమ్మవారు

తల్లాడ: భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, కొంగు బంగారమై విలసిల్లుతోంది తల్లాడ కోటమైసమ్మ అమ్మవారు. నాలుగు వందల సంవత్సరాల నుంచి ఇక్కడ కోటమైసమ్మ అమ్మవారిని భక్తులు ఆరాదిస్తున్నారు. రెడ్డి రాజుల కాలంలో ఇక్కడ అమ్మవారు వెలిసింది. తల్లాడలో ఉన్న కోటకు రక్షణగా ఇక్కడ అమ్మవారు మైసమ్మ రూపంలో వెలిసినట్లు పూర్వీకులు చెబుతున్నారు. అమ్మవారు శిథిలావస్థలో ఉండగా.. 2013 అక్టోబర్‌లో ఇక్కడ ఆలయం నిర్మించి పున:ప్రతిష్ఠ చేశారు. ఆలయ నిర్మాణానికి లగడపాటి నెహ్రూ, మాదవి దంపతులు రెండు కుంటల స్థలాన్ని వితరణ చేశారు. నిత్యం పూజలు కూడా ఆ దంపతుల ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయి. ఆలయం నిర్మించిన తర్వాత తల్లాడకు చెందిన ఓ ఆధ్యాత్మిక భక్తురాలికి కలలో వచ్చి తనకు గ్రామం మొత్తం బోణాలు సమర్పించాలని చెప్పటంతో అప్పటి నుంచి ప్రతి ఏటా ఆలయంలో బోణాల జాతర నిర్వహిస్తున్నారు.

ఘనంగా దేవీ నవరాత్రోత్సవాలు..

కోటమైసమ్మ ఆలయం వద్ద ప్రతి ఏటా దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతాయి. ఆలయ ప్రధాన అర్చకులు కంచెల సతీష్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ లగడపాటి నెహ్రూ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులు తొమ్మిది రకాల అవతారాల్లో తల్లాడ ప్రజలకు అమ్మవారు దర్శనమిస్తారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఈ నెల 15 నుంచి 23 వరకు నవరాతో్త్రవాలు జరుగుతున్నాయి.

25న దేవాలయం దశమ వార్షికోత్సవం, బోనాల జాతర..

ఈ నెల 25న ఆలయ వార్షికోత్సవం సందర్భంగా, మహా బలిహరణ, బోనాల జాతర ఘనంగా జరగనుంది. తల్లాడ పరిసర గ్రామాల నుంచి మహిళలు మేళతాలాలతో వెళ్లి అమ్మవారికి బోణాలు సమర్పిస్తారు. బోణాల జాతరకు ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పాటు, కొత్తగూడెం, ఇల్లెందు, జగ్గయ్యపేట, తిరువూరు వంటి ప్రాంతాల నుంచి భక్తులు హాజరవుతారు. బోణంతో పాటు భక్తులు వారి మొక్కులను తీర్చుకుంటారు. అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, విశేష అలంకార దర్శనం జరుగుతోంది.

రేపు మహా అన్నదానం..

కోట మైసమ్మ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు మహా అన్నదాన కార్యక్రమం జరుగుతోంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. దాతల సహకారంతోటే అన్నదానం జరుగుతోంది.

దాతల సహకారంతో ఆలయం అభివృద్ధి..

దాతల సహకారంతో కోట మైసమ్మ ఆలయం అభివృద్ధి చెందుతోంది. దశాబ్ద కాలం క్రితం కోట మైసమ్మ పెరడులో ఉన్న అమ్మవారికి దాతల సహకారంతో ఆలయం నిర్మించారు. ఆ తర్వాత ఆలయం ముందు రేకుల షెడ్డు ఏర్పాటు చేశారు. ఆలయం పక్కనే నవరాత్రోత్సవాలకు, వివిధ రకాల ఫంక్షన్లకు కూడా షెడ్డు ఏర్పాటు చేశారు.

ఆలయానికి ఏళ్లనాటి చరిత్ర ఉంది..



కోట మైసమ్మ తల్లి ఇక్కడ 400 సంవత్సరాల క్రితమే రెడ్డి రాజుల కాలంలో వెలిసింది. అప్పటి నుంచి ఈ ప్రాంత వాసులు పూజలు చేస్తున్నారు. దశాబ్ద కాలం క్రితం ఆలయాన్ని అమ్మవారి కోర్కె మేరకే నిర్మించి విగ్రహప్రతిష్ఠ చేశాం. అప్పటి నుంచే ప్రతి ఏటా వార్షికోత్సవం సందర్భంగా బోణాల జాతర జరుగుతుంది. ఈ సంవత్సరం బుధవారం బోణాల జాతర జరగనుంది.

– కంచెల సతీష్ శర్మ, ఆలయ ప్రధాన అర్చకుడు

దాతలు, గ్రామస్తుల సహకారంతోనే..



దాతలు, గ్రామస్తుల సహకారంతోటే గోడల మధ్య ఉన్న అమ్మవారికి గుడి కట్టించగలిగాం. ఇప్పుడు ఆలయంతో పాటు పక్కనే చిన్న చిన్న ఫంక్షన్లు చేసుకొనేందుకు షెడ్డు కూడా ఏర్పాటు చేశాం. నవరాత్రోత్సవాలప్పుడు ఈ షెడ్డులో వివిధ రకాల అలంకరణలో అమ్మవారు దర్శన మిస్తున్నారు. ప్రతి ఏటా బోణాల జాతర ఇక్కడ ప్రత్యేకంగా, ఘనంగా జరుగుతుంది.

– లగడపాటి నెహ్రూ, ఆలయ కమిటీ చైర్మన్

టికెట్ కాంగ్రెస్ పార్టీకే కేటాయించాలి



వైరా: ఆందోళన నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కొణిజర్ల: మాట్లాడుతున్న రామారావు

వైరా/కొణిజర్ల: వైరా అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ కాంగ్రెస్ పార్టీకే కేటాయించాలని టీపీసీసీ సభ్యుడు రంగారావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు మంజుల, ఎల్‌డీఎం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ సూరంపల్లి రామారావులు తెలిపారు. శనివారం వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అదే విధంగా కొణిజర్లలోని శ్రీరామ కల్యాణ మండపంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైరా నియోజకవర్గంలో గత 15 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లేకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని, కాంగ్రెస్ పార్టీ తరపున ఎవరికి టికెట్ ఇచ్చినా గెలిపించుకుని తీరుతామన్నారు. పొత్తుల్లో భాగంగా సీపీఎంకు కేటాయిస్తే గెలిచే సీటును కోల్పోతామన్నారు. అనంతరం కొణిజర్ల మండలంలోని పెద్దగోపతి గ్రామానికి చెందిన గుండ్ల మంగమ్మ మృతి చెందగా.. కొణిజర్లలో ఆమె దశ దిన కర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సమావేశాలల్లో వివిధ మండలాల నాయకులు నున్నా కృష్ణయ్య, ఉప్పెర్ల ఆనంద ప్రసాద్, ధరావత్ భద్రు నాయక్, కట్ల సంతోష్, రాముడు, నాగరాజు, అంజన్‌కుమార్ యాదవ్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, రత్తయ్య, ఆత్మ వైరా నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ రమేష్, వెంకటయ్య, వైరా ఏఎంసీ మాజీ చైర్మన్ రోశయ్య, సర్పంచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలపై పటిష్ట నిఘా..



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్‌చక్రవర్తి

సత్తుపల్లి: ఎన్నికల నిర్వహణపై ఇరవైనాలుగు గంటలు పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్‌చక్రవర్తి తెలిపారు. స్థానిక తహసీల్‌లో శనివారం విలేకరులతో మాట్లాడారు. మేడిశెట్టివారిపాలెం, వెంకటాపురం, ముత్తగూడెం, పేరువంచ, తల్లాడ వద్ద ఐదు అంతరాష్ట్ర చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని, నిరంతరం వీడియోలు తీస్తామని అవసరమైతే ఎఫ్‌ఐఆర్ నమోదు చేస్తామన్నారు. తనిఖీల్లో పట్టుబడ్డ నగదు, బంగారు వస్తువులను తగిన ఆధారాలను సమర్పిస్తే కలెక్టరేట్‌లోని త్రీమెన్ కమిటీ పరిశీలించి అందిస్తామన్నారు.

సీ విజిల్ యాప్‌పై అవగాహన..

సీ విజిల్‌యాప్‌ను ప్రజలు డౌన్‌లోడ్ చేసుకోవాలని అశోక్‌చక్రవర్తి అన్నారు. యాప్‌లో ఫిర్యాదు చేసిన 100 నిమిషాల్లోనే ఫ్లైయింగ్ స్క్వాడ్ విచారణ చేస్తుందని, సత్తుపల్లి తహసీల్‌లో ఆర్‌ఓ ఆఫీస్ కంట్రోల్‌రూం ఏర్పాటు చేశామని, సెల్ నం: 90328–29032కు సమాచారం అందించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రదర్శనలకు ఎవరైతే ఆన్‌లైన్లో ముందుగా అనుమతి తీసుకుంటారో వారికే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ యోగేశ్వరరావు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



సత్తుపల్లి మున్సిపాలిటీలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

సత్తుపల్లిటౌన్: ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కె.సుజాత అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఓటు హక్కు వినియోగం, సీ విజిల్ యాప్‌పై అవగాహన కల్పిస్తూ రంగవల్లులు, బతుకమ్మ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యోగేశ్వరరావు, ఎంఈఓ బి.రాములు, మేనేజర్ శ్రీనివాసరావు, మెప్మా సీఓలు ప్రసాద్, నరేష్, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యాత్రను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఈదయ్య

సత్తుపల్లి: దళిత వర్గంలోని అన్ని కులాలకు సామాజిక న్యాయం జరగాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు చేపట్టిన విశ్వరూప రథయాత్రను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఈదయ్య కోరారు. శనివారం కల్లూరు మేజర్ పంచాయతీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రథయాత్ర ఈ నెల 26న ఖమ్మంకు చేరుకుంటుందని, నవంబర్ 7న హైదరాబాద్‌లో లక్షలాదిమందితో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను మాదిగలు విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సురేష్, ముత్తారావు, వెంకటేశ్వరావు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, కోటేశ్వరావు, వెంకటేశ్వర్లు, కృష్ణ, రాఘవులు, వెంకటి, లక్ష్మణ్, సుందర్‌రావు, సూరన్న, రవి పాల్గొన్నారు.

వాడవాడలా బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ మహిళలు శనివారం వాడవాడలా బతుకమ్మ ఆడారు. దసరా ఉత్సవాల్లో భాగంగా మహిళలు, పిల్లలు, యువతులు రకరకాల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ.. బతుకమ్మ ఆడారు. అనంతరం గ్రామ సమీపంలో ఉన్నటువంటి కాలువలు, చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



చింతకాని: మండల పరిషత్ కార్యాలయంలో పూజలు చేస్తున్న మహిళా ఉద్యోగులు



తల్లాడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వేంసూరు: రామన్నపాలెంలో..



సత్తుపల్లిటౌన్: రామాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పెనుబల్లిలో..



ముదిగొండలో..

ఫౌండేషన్ సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి

మధిర: పట్టణంలోని ఆర్కే ఫౌండేషన్ అనాథాశ్రమాన్ని శనివారం సత్తుపల్లి సీనియర్ సివిల్‌జడ్జి పి.అరుణకుమారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విధి వంచితులు, క్షతగాత్రులకు ఫౌండేషన్ చేస్తున్న సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. వీరికి శాశ్వత స్థలం, నైట్ షెల్టర్‌ను ప్రభుత్వం తరుపున అందేలా జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు. ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి మాట్లాడుతూ.. సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారిని అనాథాశ్రమానికి స్థలం కోసం అభ్యర్థించగా వెంటనే స్పందించారన్నారు. కార్యక్రమంలో లంక ఫౌండేషన్ చైర్మన్ హెల్త్ డిపార్ట్‌మెంట్ లంక కొండయ్య, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాసు, జిల్లా నాయకుడు యశోద, మధిర నియోజకవర్గ అధ్యక్షుడు కోట వెంకట్, నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ కె.వి.ఆర్, ఆదరణ ఫౌండేషన్ నిర్వాహకురాలు నిస్సి హరిని, అడ్వకేట్స్ నంబూరు జనార్దన్, నెల్లూరు రవి, తేలప్రోలు వెంకట్రావు, పల్లపోతు కృష్ణారావు, కావూరి రమేష్, పారా లీగల్ వలంటీర్ వై.సుజాత, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గుంత ప్రమాదకరమే..

ముదిగొండ మండలంలో ఓ గ్యాస్ కంపెనీ గ్యాస్‌పైప్‌లైన్ల కోసం పెద్ద పెద్ద గుంతలను తవ్వి వదిలేస్తున్నారు. వల్లభిలోని చెక్‌పోస్టు వద్ద వల్లభి–జగ్గయ్యపేట ప్రధాన రహదారి పక్కనే ఉన్న గ్యాస్‌లైన్ కోసం తీసిన పెద్ద గుంత ప్రమాదకరంగా మారింది. నెలలు గడుస్తున్నా తీసిన గోతులను పూడ్చకపోవడంతో వాహనదారులు అందులో పడి క్షతగాత్రులు అవుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని గ్రామ ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

– ముదిగొండ

వల్లభిలో ప్రమాదకరంగా ఉన్న గ్యాస్‌లైన్ గుంత →



ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు శనివారం భక్తులు దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి, దుర్గామాత, శ్రీజ్ఞానసరస్వతీదేవి, శ్రీచండికాదుర్గాదేవి, వారాహీదేవి అలంకరణలో దర్శనమివ్వగా.. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు జరుపుకున్నారు. అనంతరం పూజారులు భక్తులకు అమ్మవారి విశిష్టితను వివరించి.. తీర్థప్రసాదాలు అందించారు. పలుచోట్ల ఆలయ కమిటీ సభ్యులు అన్నదానాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



వేంసూరు: భీమవరం బీసీ కాలనీలో దుర్గమ్మకు పూజలు చేస్తున్న భవానీ మాలధారులు



కొణిజర్ల: తనికెళ్లలో చండీ యాగం నిర్వహిస్తున్న భక్తులు



కారేపల్లి: దుర్గామాత మండపం వద్ద అన్నదానం చేస్తున్న దృశ్యం



తల్లాడ: రంగంబంజరలో భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



బోనకల్: అమ్మవారికి పూజలు చేస్తున్న జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్



మధిర: వారాహీదేవి అలంకరణలో అమ్మవారు



సత్తుపల్లిటౌన్: శ్రీజ్ఞాన సరస్వతీదేవిగా..



చింతకాని: శ్రీ లలితా త్రిపురసుందరీ దేవిగా..



వైరారూరల్: దుర్గామాత అలంకరణలో..